SAKSHI

12 NOV 2020

# అవినీతిపై సమాచారమిస్తే చర్యలు తీసుకుంటాం

## పుదుచ్చేరి ఎస్ఎస్పీ ఆకాంక్షయాదవ్



ప్రత్యేక విజిలెన్స్ క్యాంప్‌లో మాట్లాడుతున్న ఆకాంక్షయాదవ్

యానాం: అవినీతిపై కచ్చితమైన సమాచారం ఉంటే విజిలెన్స్, అవినీతి నిరోధకశాఖకు తెలియజేస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని పుదుచ్చేరి సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఆకాంక్ష యాదవ్ పేర్కొన్నారు. విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్ ను పురస్కరించుకుని యానాంలోని ఎస్ఎస్ఏ సమావేశ మందిరంలో ప్రత్యేక విజిలెన్స్ క్యాంపున్ ఆమె నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వివిధ శాఖల ఉద్యోగులు, అధికారులు అవినీతికి పాల్పడితే తమకు ఫిర్యాదు చేయవచ్చునన్నారు. ఇప్పటివరకు పుదుచ్చేరి, మాహే, కారైకల్‌లలో సైతం తాము విజిలెన్స్ ప్రత్యేక క్యాంపులను నిర్వహించామని ఇవి చాలా విజయవంతం అవుతున్నాయని వీటిని నిరంతరం కొనసాగిస్తున్నట్లు ఆమె తెలిపారు.

**వివిధ అంశాలపై ఫిర్యాదులు**

నియోజకవర్గ పరిధిలోని పలు అంశాలపై స్థానికులు ఎస్ఎస్పీ ఆకాంక్షయాదవ్‌కు ఫిర్యాదులు అందించారు. శుంకర స్వామి నాయుడు వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు శుంకర కార్తీక్ గౌతమీగోదావరి ఐలాండ్–5లో రూ.5 కోట్లతో చేపట్టిన పర్యాటక ప్రాజెక్టు ఫిర్యాదుపై కోర్టు ఆదేశాల మేరకు విచారణ పురోగతి గురించి ప్రశ్నించగా దానిపై ఇప్పటికే చీఫ్ సెక్రటరీకి నివేదిక ఇచ్చినట్లు ఆమె జవాబు ఇచ్చారు. యానాంలోని వివిధ శాఖల్లో జరుగుతున్న అధికార దుర్వినియోగం, అవినీతిపై రిప్రజెంటేషన్ ఇవ్వాలని ఆమె కోరారు. రెవెన్యూ అధికారులు సీజ్‌చేసిన దీపావళి సామగ్రి దొంగిలించడంపై బీఎస్పీ కార్యదర్శి ఆదిమూలం శ్రీనివాస్ ఫిర్యాదు చేశారు. దీనిపై ఆమె విచారణ చేస్తున్నట్లు తెలిపారు. 2018–19 సంవత్సరంలో ఫ్లడ్‌ప్రోన్ ఏరియాలో జరిగిన అక్రమ రిజిస్ట్రేషన్లపై ఫిర్యాదు చేయగా వాటిపై విచారణ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎస్పీ భక్తవత్సలన్, సీఐ గూటం శివగణేష్, విజిలెన్స్ అధికారులు హేమచంద్రన్, కన్నన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత దుస్తుల పంపిణీ ఫైలుకు ఎల్జీ ఆమోదం

యానాం: ఆదిద్రావిడశాఖ, షెడ్యూల్డు తెగల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీలకు దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉచితదుస్తుల పంపిణీకి సంబంధించి ఫైలుకు ఎల్జీ కిరణ్‌బేడీ బుధవారం ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా రూ.6 కోట్ల 63లక్షలు దుస్తులు పంపిణీకి ఖర్చు చేసేందుకు అనుమతిస్తున్నట్లు అయితే వీటిని కేంద్ర ప్రభుత్వ నిబంధనల మేరకు ఈ మొత్తాన్ని లబ్ధిదారుల బ్యాంకు అకౌంట్లలో రూ.500 చొప్పున నగదు బదిలీ ప్రక్రియ ద్వారా వేయనున్నట్లు ఆమె తెలిపారు. ఈ పథకం ద్వారా యానాం, పుదుచ్చేరి, మాహే, కారైకల్ నాలుగు రీజియన్‌లలోని 1,32,688 మంది లబ్ధి పొందనున్నట్లు ఆమె పేర్కొన్నారు. రవాణాశాఖ ఉద్యోగులకు.. పీఆర్టీసీ ఉద్యోగుల బకాయి జీతాలకు రూ.3 కోట్ల 97లక్షలను గ్రాంట్ ఇన్ ఎయిడ్ మంజూరుకు ఎల్జీ కిరణ్‌బేడీ ఆమోదం తెలిపారు.

## కొత్తగా 13 కోవిడ్ కేసులు

యానాం: నియోజకవర్గ పరిధిలో కొత్తగా బుధవారం 13 కోవిడ్–19 పాజిటివ్ కేసులు నిర్ధారణ అయ్యాయి. దీంతో మొత్తం 2037 పాజిటివ్ కేసులు నమోదయ్యినట్ల జీజీహెచ్ డీడీ కాశి సత్యనారాయణ తెలిపారు. ఇప్పటివరకు 1,954 మంది చికిత్సపొంది డిశ్చార్జి అయ్యారని, 44 మంది మృతి చెందారని, మరో 39మంది ఆసుపత్రుల్లోను, 162 మంది హోమ్ ఐసోలేషన్‌లోను చికిత్స పొందుతున్నారని చెప్పారు. ఇప్పటివరకు 17,650కి శాంపిల్ పరీక్షలు నిర్వహించగా 15,613 మందికి కరోనా నెగిటివ్ వచ్చిందని తెలిపారు.

## విద్యారంగంలో సంస్కరణలకు 'మౌలానా' నాంది పలికారు



మౌలానా విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న విద్యాశాఖాధికారి సాయినాథ్ తదితరులు

యానాం: దేశ మొట్టమొదటి విద్యాశాఖామంత్రి మౌలానా అబుల్‌కలామ్ ఆజాద్ జయంతిని బుధవారం యానాంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఫెర్రీరోడ్డులో ఆజాద్ విగ్రహానికి విద్యాశాఖాధికారి కాలే సాయినాథ్ తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యారంగంలో అనేక సంస్కరణలకు నాంది పలికి విద్యాభివృద్ధికి ఆజాద్ చేసిన సేవలను కొనియాడారు. పీఆర్ఏ కాళ్ల సత్యనారాయణ, నారద తదితరులు పాల్గొన్నారు.

## ఎల్జీ బేడీని కలసిన బీజేపీ నేతలు

యానాం: రాజ్‌నివాస్‌లో ఎల్జీ కిరణ్‌బేడీని బుధవారం పుదుచ్చేరి బీజేపీ అధ్యక్షుడు సామినాథన్ ఆధ్వర్యంలో నామినేటెడ్ ఎమ్మెల్యేలు సెల్వగణపతి, శంకర్‌లు కలిశారు. ఈ సందర్భంగా మెడికల్ కోర్సుల అడ్మిషన్లలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న విద్యార్థులకు 10 శాతం రిజర్వేషన్ కేటాయించడంపై చర్చించారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ పది శాతం రిజర్వేషన్ కల్పించడం నిబంధనలతో కూడుకున్న అంశమని దీనిని ఎల్జీ నిర్ణయించలేరని, అందువల్లే ఆమె కేంద్ర ప్రభుత్వానికి ఆ ఫైలును పంపారన్నారు. కాని సీఎం నారాయణసామి ఎల్జీపై నిందలు మోపుతున్నారని ఆరోపించారు. త్వరలో కేంద్రహోమ్ మంత్రిని కలిసి పదిశాతం రిజర్వేషన్ అంశంపై చర్చిస్తామని తెలిపారు.

ANDHRA JYOTHI

12 NOV 2020

## 'అవినీతిపై ధైర్యంగా ఫిర్యాదు చేయండి'

యానాం, నవంబరు 11: యానాంలో విజిలెన్స్, ఏసీబీ సంయుక్త ఆధ్వర్యంలో అవినీతి ఉద్యోగల కేసుల విచారణ కోసం ప్రత్యేక క్యాంపు నిర్వహించారు. స్థానిక సర్వశిక్షఅభియాన్ సమావేశపు హాల్‌లో జరిగిన కార్యక్రమంలో కేసుల విచారణను ఎస్ఎస్పీ ఆకాంక్ష యాదవ్ పర్యవేక్షించారు. ఈసందర్భంగా ఆకాంక్ష మీడియాతో మాట్లాడుతూ అవినీతి కేసుల విచారణ పుదుచ్చేరిలోనే విచారణ జరిగేదని, ఇకపై నాలుగు ప్రాంతాల్లో ప్రత్యేక క్యాంప్‌లు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. అవినీతిపై ప్రతీఒక్కరూ ధైర్యంగా ఫిర్యాదు చేయాలని అన్నారు. పెండింగ్‌లో ఉన్న పలు ఫిర్యాదులు విచారణ చేసి పరిష్కరిస్తామని అన్నారు. ఈసందర్భంగా పలువురు ఇసుక, బాణసంచా తదితర సమస్యలపై ఫిర్యాదులు చేశారు.

**యానాం:** యానాంలో అబుల్‌కలాం ఆజాద్ జయంతి సమాచారశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ఫెర్రీరోడ్‌లో ఉన్న ఆజాద్ విగ్రహానికి మున్సిపల్ కమిషనర్ గౌరీసరోజ, విద్యాశాఖాధికారి కాలే సాయినాథ్ పూలమాలలువేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సమాచాశాఖాధికారి కాళ్ల సత్యనారాయణ, నారద పాల్గొన్నారు.

VELUGU
12 NOV 2020

# లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పోస్టర్ పెయింటింగ్ పోటీలు

యానాం, నవంబరు011(వెలుగు విలేకరి): యానాం లయన్స్‌క్లబ్ వారి ఆధ్వర్యంలో సేవ ద్వారా ప్రపంచ శాంతి అనే అంశంపై పోస్టర్ పెయింటింగ్ పోటీలు నిర్వహించారు. 11,12,13 సంవత్సరాల వయసు కలిగిన పిల్లలకి ఈ పోటీలు ఏర్పాటు చేశారు స్థానిక మహాత్మాగాంధీ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన ఈ పోటీలలో 21 మంది విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రాంతీయ విద్యాశాఖాధికారి కాలే సాయినాథ్ మాట్లాడుతూ ఇటువంటి పోటీల వల్ల పిల్లల్లో సేవాభావం పెరుగుతుందని, తద్వారా ప్రపంచ శాంతి సాధించగలమని అన్నారు. ఈ పోటీలలో ఉత్తమ పోస్టర్ బహుమతి పొందిన కుమారి ఆఫ్రీన్‌ను ప్రశంసించారు. విజేతలకి లయన్స్‌క్లబ్ అధ్యక్షులు కంచర్ల పెదబాబు, కోశాధికారి సహదేవరాజు, రీజనల్ చైర్మన్ కాపగంటి ప్రవీణ్, పెద్దిరెడ్డి ఉమామహేశ్వరరావు, మాజేటి సత్యభాస్కర్, ముమ్మిడి చిన్నారి తదితరులు బహుమతులను అందచేశారు. న్యాయనిర్ణేతలుగా మల్లాడి లక్ష్మణదాసు, ఎమ్.సురేంద్రప్రకాష్ తదితరులు వ్యవహరించారు.










# నవంబరు 16న డ్రాఫ్ట్ రోల్ ప్రదర్శన

యానాం, నవంబరు11(వెలుగు విలేకరి): కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరి రాష్ట్రవ్యాప్తంగా ఓటర్లకి సంబంధించిన డ్రాఫ్ట్‌రోల్‌ను నవంబరు16న ప్రదర్శించటం జరుగుతుందని యానాం ఇన్‌చార్జి పరిపాలనాధికారి జి.గౌరీసరోజ తెలిపారు. ప్రదర్శించిన రోల్‌లో మార్పులు, చేర్పులు ఉన్నట్లయితే డిసెంబరు15 వరకు మార్చుకునే అవకాశం ఉందన్నారు. అదేవిధంగా 2021 జనవరి ఒకటి నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవచ్చునన్నారు. నవంబరు, డిసెంబరు12,13 తేదీలలో శని, ఆదివారాలలో ప్రత్యేక నమోదు కార్యక్రమం జరుగుతుందని తెలియచేశారు. తుది ఓటర్ల నమోదును జనవరి21న ప్రదర్శించటం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని నూతనంగా ఓటు నమోదు చేసుకునే వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకి పుదుచ్చేరి ఎన్నికలశాఖ వెబ్‌సైట్ నుండి పొందవచ్చునన్నారు. నవంబరు16న యానాంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించటం జరుగుతుందని ఆమె తెలియచేశారు.

PRAJA SAKTHI
12 NOV 2020

## ధైర్యంగా ఫిర్యాదు చేయండి : ఎస్ఎస్‌పి

ప్రజాశక్తి - యానం

అవినీతిపై ధైర్యంగా ఫిర్యాదు చేయాలని పుదుచ్చేరి సీనియర్ ఎస్‌పి ఆకాంక్షయాదవ్ ప్రజలకు సూచించారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం యానాం వచ్చిన ఎస్ఎస్‌పి బుధవారం స్థానిక సర్వ శిక్ష అభియాన్ సమావేశ మందిరంలో ప్రత్యేక విజిలెన్స్ క్యాంపు నిర్వహించారు

VeJAN

12 NOV 2020



## అవినీతిపై ధైర్యంగా ఫిర్యాదు చేయండి

### -ఎస్ఎస్‌పి ఆకాంక్ష యాదవ్

యానాం (ఇండస్‌విజన్ న్యూస్) : అవినీతిపై ప్రతి ఒక్కరూ ధైర్యంగా ఫిర్యాదు చేయాలని పుదుచ్చేరి సీనియర్ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ ఆకాంక్ష యాదవ్ పేర్కొన్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా యానాం విచ్చేసిన ఎస్ ఎస్ పి బుధవారం స్థానిక సర్వ శిక్ష అభియాన్ సమావేశ మందిరంలో ప్రత్యేక విజిలెన్స్ క్యాంపును నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆమె మాట్లాడారు. పుదుచ్చేరి, కారైకాల్, యానాం, మాహై ప్రాంతాలలో ప్రత్యేక విజిలెన్స్ క్యాంపులను నిర్వహించి పెండింగ్లో ఉన్న ఫిర్యాదులను పరిష్కరిస్తామని వెల్లడించారు. ఎక్కడ ఎటువంటి అవినీతి జరిగినా ప్రజలు ధైర్యంగా ఫిర్యాదు చేయవచ్చని వెల్లడించారు.ఈ సందర్భంగా పలువురు ఇసుక, బాణాసంచా తదితర సమస్యలను సంబంధించి ఫిర్యాదులను అందజేశారు.

## అబుల్ కలాం ఆజాద్‌కు ఘన నివాళి

యానాం (ఇండస్ విజన్ న్యూస్) : స్వాతంత్ర్య సమరయోధుడు, భారతదేశ మొదటి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని బుధవారం యానాంలో ఘనంగా నిర్వహిం చారు. స్థానిక ఫెర్రీ రోడ్డులో గల ఆయన విగ్రహానికి ప్రాంతీయ విద్యాశాఖ అధికారి కాలే సాయినాథ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఆయన చేసిన సేవలు కొని యాడారు. ఈ కార్యక్రమంలో సమాచార శాఖ అధికారి కాళ్ల సత్యనారాయణ, రాజు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.